పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి

మద్దూరు (ధూళిమిట్ట), జూలై 23 : వర్షాకాలంలో సీజనల్ వ్యాధుల నివారణకు ప్రజలు వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని మద్దూరు ఎంపీడీవో రామ్మోహన్ సూచించారు. మంగళవారం మండలంలోని రేబర్తి పంచాయతీ ఆధ్వర్యంలో దోమల నివారణ కోసం ఆయిల్ బాళ్లు తయారు చేసి మురుగు గుంతల్లో వేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ సీజనల్ వ్యాధులు సోకకుండా ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అనంతరం గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించి, పిల్లలకు పౌష్టికాహారం అందించాలని టీచర్లకు సూచించారు. కార్యక్రమంలో ఎంపీవో ఖాజా మొహినుద్దీన్, పంచాయతీ కార్యదర్శి మాధవ్‌జాదవ్, పల్లె దవఖాన వైద్యుడు స్టూవర్ట్ సన్, ఏఎన్ఎం మల్లోత్రి పాల్గొన్నారు.

రేబర్తిలో మురుగునీటిలో ఆయిల్‌బాళ్లను వదులుతున్న ఎంపీడీవో రామ్మోహన్

విద్యార్థులకు ఆగమ గ్రంథాలు పంపిణీ

చేర్యాల, జూలై 23 : కొమురవెల్లి మల్లికార్జున స్వామి వారి ఆలయ ఆధ్వర్యంలో కొనసాగుతున్న వీర శైవ ఆగమ పాఠశాల విద్యార్థులకు కరీంనగర్‌కు చెందిన పత్తి మౌనికాచంద్రశేఖర్ దంపతులు వీరశైవ ఆగమ గ్రంథాలు పంపిణీ చేశారు. ఆ పాఠశాలలో ఆగమ విద్యను అభ్యసిస్తున్న 70 మంది విద్యార్థులకు వారి కుమారుడు సిద్ధాంత జిష్ణిత్ పుట్టిన రోజు సందర్భంగా గ్రంథాలను అందించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు వారిని అభినందించారు. కార్యక్రమంలో ఆలయ ఈవో బాలాజీశర్మ, ప్రధాన అర్చకుడు మల్లికార్జున్, ఏఈవో శ్రీనివాస్, ఆలయ అర్చకులు, వీరశైవ ఆగమ పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

వీరశైవ ఆగమ గ్రంథాలతో విద్యార్థులు

వర్షాకాలంలో జాగ్రత్తలు తప్పనిసరి

హుస్నాబాద్‌టౌన్, జూలై 23 : వర్షాకాలంలో పలు రకాల రోగాలు రాకుండా తప్పనిసరిగా జాగ్రత్తలు తీసుకోవాలని మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితావెంకన్న అన్నారు. పట్టణంలోని నాలుగో వార్డులో పరిసరాల శుభ్రతపై ఆమె మంగళవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ తిరిగి పరిసరాలను ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచుకోవాలని లేనిపక్షంలో రోగాలు వచ్చే అవకాశం ఉందని తెలిపారు. కార్యక్రమంలో వైస్‌చైర్‌పర్సన్ అయిలేని అనిత, శానిటరీ ఇన్‌స్పెక్టర్ బాల ఎల్లం, ఎన్విరాన్‌మెంట్ ఇంజినీర్ రవికుమార్, వార్డు అధికారి వెంకటేశ్, మెప్మా ఆర్పీ శోభతోపాటు అంగన్‌వాడీ, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

దోమల నివారణ మందును చల్లిస్తున్న చైర్‌పర్సన్ ఆకుల రజితావెంకన్న

విద్యార్థులకు అన్ని అంశాలపై అవగాహన అవసరం

చేర్యాల, జూలై 23 : విద్యార్థి దశ ఎంతో కీలకమైందని, పాఠశాల స్థాయిలోనే అన్ని అంశాలపై అవగాహన కలిగి ఉంటే భవిష్యత్‌లో ఉత్తమ పౌరులుగా తయారు కావచ్చని చేర్యాల సీఐ శ్రీను అన్నారు. పట్టణంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో చేర్యాల పోలీసులు, హుస్నాబాద్ షీ టీమ్స్ సభ్యులతో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ విద్యార్థులకు బాలికలు, మహిళలకు ఉన్న చట్టాలు, సైబర్ నేరాలుచి, గుడ్, బ్యాడ్ టచ్, సోషల్ మీడియా, సెల్‌ఫోన్ తదితర అంశాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎస్సై దామోదర్, స్కూల్ హెచ్ఎం దేవేందర్‌రెడ్డి, ఉపాధ్యాయులు, హుస్నాబాద్ షీ టీమ్ బృందం సైదయ్య, హెడ్ కానిస్టేబుల్, కానిస్టేబుళ్లు స్వప్న, ప్రశాంతి, పీసీలు కృష్ణ, శివకుమార్ పాల్గొన్నారు.

అవగాహన కార్యక్రమంలో మాట్లాడుతున్న సీఐ శ్రీను

ఈఎస్ఐ డిస్పెన్సరీ ఏర్పాటు చేయాలి

గజ్వేల్, జూలై 23 : జిల్లాలో కార్మిక రాజ్య బీమా సంస్థ (ఈఎస్ఐ) డిస్పెన్సరీ స్థానిక కార్యాలయాలను ఏర్పాటు చేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు సందబోయిన ఎల్లయ్య అన్నారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. జిల్లాలో ఈఎస్ఐ బీమా చేసుకున్న వ్యక్తులు 5వేల మంది ఉన్నారని తెలిపారు. అందరినీ దృష్టిలో పెట్టుకొని గజ్వేల్, సిద్దిపేటలో డిస్పెన్సరీ కేంద్రాలను ఏర్పాటు చేయాలన్నారు. సమావేశంలో సురేశ్, సద్ధాం, అశోక్, సుధాకర్, రాజు, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

గుణాత్మక విద్య అందించాలి

- సిద్దిపేట జిల్లా కలెక్టర్ మను చౌదరి
- విద్యాశాఖ అధికారులతో సమీక్ష

సమావేశానికి హాజరైన విద్యాశాఖ అధికారులు, నోడల్ అధికారులు

సిద్దిపేట కలెక్టరేట్, జూలై 23 : ప్రభుత్వ పాఠశాలలో గుణాత్మకమైన విద్యను అందించాలని కలెక్టర్ మను చౌదరి విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల్లో అభ్యసన సామర్థ్యాల పెంపుపై కలెక్టర్ కార్యాలయంలో మండల విద్యాశాఖ అధికారులు, మండల విద్యాశాఖ నోడల్ అధికారులు, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులతో కలెక్టర్ మంగళవారం సమావేశం నిర్వహించి ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల్లో గుణాత్మక విద్యను అందించేందుకు అవసరమైన అన్ని మౌలిక వసతులను ప్రభుత్వం అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీలు, ఇతర కార్యక్రమాల ద్వారా కల్పిస్తుందన్నారు. వాటిని సద్వినియోగం చేస్తూ విద్యార్థుల్లో గుణాత్మకమైన అభ్యసన శక్తిని పెంపొందించాల్సిన బాధ్యత ఉపాధ్యాయులు, విద్యాశాఖ అధికారులదే అన్నారు. కార్యక్రమంలో డీఈవో శ్రీనివాస్‌రెడ్డి, విద్యాశాఖ సెక్టోరల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఆంగ్లభాషపై పట్టు సాధించాలి

కోహెడ, జూలై 23 : విద్యార్థులు ఆంగ్లభాషపై పట్టు సాధిస్తేనే ఉజ్వల భవిష్యత్ ఉంటుందని కలెక్టర్ ఎం మనుచౌదరి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని శనిగరం, కోహెడ జిల్లా పరిషత్ స్కూల్, కాచాపూర్ సోమవారపల్లి ప్రాథమిక పాఠశాలలను ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. పదో తరగతి విద్యార్థుల్లో ఉన్న భాషా పరిజ్ఞానాన్ని అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో మరుగు దొడ్లు, అదనపు తరగతి గదుల నిర్మాణం పూర్తయినా బిల్లు చెల్లించక పోవడంతో కాంట్రాక్టర్ వాటికి తాళం వేశారని హెచ్ఎం సరళ కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. వర్షపు నీరు కిచెన్‌లోకి వస్తుండడంతో కిచెన్ షెడ్ ముందు రేకులు ఏర్పాటు చేయాలని పంచాయతీరాజ్ ఈఈ శ్రీనివాస్‌రెడ్డిని ఆదేశించారు. అనంతరం శనిగరం గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రాన్ని పరిశీలించారు. ఓ చిన్నారితో అక్షరాలు దిద్దించారు. కార్యక్రమాల్లో విద్యాశాఖ సెక్టోరియల్ అధికారి రామస్వామి, రంగనాథ్, ఎంఈవో యాదవరెడ్డి ఎంఎస్‌వో పద్మయ్య, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలను పునఃప్రారంభించడం అభినందనీయం

బెజ్జంకి, జూలై 23 : 15 ఏండ్ల క్రితం మూతపడిన పాఠశాలను పునఃప్రారంభించడం అభినందనీయమని కలెక్టర్ మను చౌదరి అన్నారు. మండలంలోని పోతారం గ్రామంలో నూతనంగా ప్రారంభించిన ప్రాథమిక పాఠశాలను ఆయన ఆకస్మికంగా మంగళవారం తనిఖీ చేశారు. ఆయన వెంట తహసీల్దార్ శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీడీవో లక్ష్మప్ప, విద్యాశాఖ సెక్టోరియల్ అధికారులు రామస్వామి, రంగనాథ్, పద్మయ్య, ఎంఎన్‌వో మహాతిలక్ష్మి, ఎంపీవో విష్ణు, ఏఈ సమ్మయ్య, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ మను చౌదరి

స్టీల్ బ్యాంక్ దేశానికే ఆదర్శం

సిద్దిపేట కలెక్టరేట్, జూలై 23 : ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి ప్రజారోగ్యాన్ని కాపాడేందుకు సిద్దిపేట జిల్లాలో వినూత్నంగా అమలవుతున్న స్టీల్ బ్యాంక్ కార్యక్రమం దేశానికి ఆదర్శమని కలెక్టర్ మనుచౌదరి తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ కార్యాలయంలో మంగళవారం కేక్ కట్ చేసి హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి దేవకీదేవి, డివిజనల్ పంచాయతీ అధికారి, మండల పంచాయతీ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

స్టీల్ బ్యాంక్ ఏర్పాటు దేశానికే ఆదర్శం

మాట్లాడుతున్న మాజీ జడ్పీ చైర్‌పర్సన్ రోజా రాధాకృష్ణ శర్మ

మాట్లాడుతున్న మున్సిపల్ చైర్ పర్సన్ మంజుల రాజనర్సు

సిద్దిపేట, జూలై 23 : భారత ఆర్థిక సర్వేలో సిద్దిపేట స్టీల్ బ్యాంకు చోటు సాధించడం సంతోషకరమని.. ఇలాంటి గొప్ప విజయాలు విజన్ ఉన్న నాయకుడు మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు ఆలోచనలకు ఫలితంగానే సాధ్యమయిందని మాజీ జడ్పీ చైర్ పర్సన్ వేలేటి రోజా రాధాకృష్ణ శర్మ అన్నారు. మంగళవారం సిద్దిపేట ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నాయకులు మోహన్ లాల్, పాల సాయిరాం, గుండు భూపేశ్, ఎడ్ల సోమిరెడ్డితో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. జాతీయస్థాయిలో సిద్దిపేటకు గుర్తింపు రావడం వెనక ఎమ్మెల్యే హరీశ్ రావు కృషి, ప్రజల భాగస్వామ్యం, స్థానిక ప్రజాప్రతినిధులు అధికారుల పనితీరుతోనే సాధ్యమైందన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచులు కనకయ్య, రవి గౌడ్, ఆంజనేయులు, నరేశ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

స్టీల్ బ్యాంక్ గుర్తింపు ఘనత హరీశ్ రావుదే..

సిద్దిపేట, జూలై 23 : ఏటా కేంద్రం వెలువరించే ఎకనామిక్ సర్వే ఆఫ్ ఇండియా బుక్‌లో "సిద్దిపేట స్టీల్ బ్యాంక్" ప్రస్తావన రావడం గర్వంగా ఉందని సిద్దిపేట మున్సిపల్ చైర్ పర్సన్ కడవేర్గు మంజులారాజనర్సు అన్నారు. మంగళవారం సిద్దిపేట పురపాలక సంఘం కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ ప్రసన్నారాణి, మున్సిపల్ వైస్ చైర్మన్ జంగిటి కనకరాజుతో కలిసి విలేకరులతో మాట్లాడారు. సిద్దిపేటలో పెరుగుతున్న కాలుష్యాన్ని దృష్టిలో పెట్టుకొని వాటిని నివారించేందుకు మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు చేసిన వినూత్న ఆలోచన ఫలితమే స్టీల్ బ్యాంకుల ఏర్పాటు అన్నారు. స్టీల్ బ్యాంకుల నిర్వహణపై పట్టణంలో పూర్తి స్థాయిలో అవగాహన కల్పించడంలో కౌన్సిలర్లు, అధికారులు, సిబ్బంది సమన్వయంతోనే ఈ విజయాన్ని సాధించిందని తెలిపారు. ఈ సందర్భంగా రాజనర్సును ప్రత్యేకంగా సన్మానించారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు గోపాలపురం దీప్తి నాగరాజు, గ్యాదరి రవి, ధర్మవరం బ్రహ్మం, పసకుల సతీశ్, మోజీజ్, బీఆర్ఎస్ నాయకులు శ్రీకాంత్, లక్ష్మణ్, మెప్మా అధికారులు సాయి కృష్ణ, రమ్య, జ్యోతి, పట్టణ ఆర్పీలు తదితరులు పాల్గొన్నారు.

కొమురవెల్లి మల్లన ఆలయంలో వేలం పాటలు

చేర్యాల, జూలై 23 : కొమురవెల్లి మల్లికార్జున స్వామి ఆలయంలో ఈవో బాలాజీ ఆధ్వర్యంలో మంగళవారం సీల్డ్ టెండర్ కమ్ బహిరంగ వేలం పాటలు నిర్వహించారు. మల్లన్న ఆలయం, రేణుకా ఎల్లమ్మ ఆలయం వద్ద కొబ్బరి ముక్కలు, మొక్కుబడి వస్త్రాలు, ఒడి బియ్యం, పసుపు, తలనీలాలు పోగు చేసుకొనే లైసెన్స్ హక్కు, ఎల్లమ్మ ఆలయం వద్ద కొబ్బరికాయలు విక్రయం, అన్నదాన సమీపంలో టాయిలెట్స్ నిర్వహణ, ప్రసాదాల ప్యాకింగ్ తదితర టెండర్ల కోసం వేలం పాటలు నిర్వహించారు.

మూడు టెండర్లు ఖరారు.. మరో 3 వాయిదా

తాజాగా నిర్వహించిన టెండర్లలో మల్లన్న ఆలయం, ఎల్లమ్మ ఆలయం వద్ద వస్త్రాలు, ఒడి బియ్యం, పసుపు పోగు చేసుకునే హక్కులను కొమురవెల్లికి చెందిన వి.అశోక్‌రాజ్ రూ.59లక్షల10వేలకు పాటను పాడి హక్కులు దక్కించుకున్నారు. మల్లన్న, ఎల్లమ్మ ఆలయాల వద్ద కొబ్బరి ముక్కలు పోగు చేసుకునే టెండరును కొమురవెల్లి మండలంలోని ఐనాపూర్‌కు చెందిన మల్లం శ్రీనివాస్ రూ.39లక్షల5వేలకు దక్కించుకున్నారు. ప్రసాదాల ప్యాకింగ్ నిర్వహణకు చేర్యాల మండలంలోని పోతిరెడ్డిపల్లికి చెందిన కే.నరేశ్ హక్కులు దక్కించుకున్నారు. సరైన పాట రాకపోవడంతో ఆలయ ఈవో భక్తులు స్వామికి మొక్కుల రూపంలో చెల్లించుకునే తలనీలాలు పోగు చేసుకొనే టెండరు, ఎల్లమ్మ ఆలయం వద్ద కొబ్బరికాయలు విక్రయించుకునే హక్కుల టెండరు, అన్నదానం సమీపంలోని సులబ్ కాంప్లెక్స్ నిర్వహణ టెండరును వాయిదా వేశారు. కార్యక్రమంలో సిద్దిపేట వేంకటేశ్వర స్వామి ఆలయ ఈవో విశ్వనాథశర్మ, ఆలయ ప్రధానార్చకుడు మహాదేవుని మల్లికార్జున్, ఏఈవో బుద్ది శ్రీనివాస్, ఆలయ సిబ్బంది, వ్యాపారులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

గజ్వేల్, జూలై 23 : ప్రభుత్వ పథకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఏడీఏ బాబునాయక్ తెలిపారు. మంగళవారం ఏవో, ఏఈవోలతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వ పథకాలపై రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు.

విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలి

దుబ్బాక, జూలై 23 : ప్రభుత్వ వసతి గృహాల్లో విద్యార్థుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డీఎస్‌యూ (ధర్మ స్టూడెంట్స్ యూనియన్) ఉమ్మడి మెదక్ జిల్లా ఇన్‌చార్జి లింగాల సురేశ్ డిమాండ్ చేశారు. మంగళవారం దుబ్బాకలో పలు వసతిగృహాలను డీఎస్‌యూ నాయకులు సందర్శించారు. ఆనంతరం వసతిగృహాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ దుబ్బాక ఎంఈవో కార్యాలయంలో సిబ్బందికి వినతిపత్రం అందజేశారు.

రైతులందరికీ రుణ మాఫీ చేయాలి

సిద్దిపేట టౌన్, జూలై 23 : రూ.2లక్షల పంట రుణమాఫీ రైతులందరికీ మాఫీ చేయాలని తెలంగాణ రైతు సంఘాల సమైక్య రాష్ట్ర అధ్యక్షుడు గడీల భైరవరెడ్డి డిమాండ్ చేశారు.జిల్లా కేంద్రం సిద్దిపేటలో మంగళవారం రైతు సంఘాల నేతలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాటాడుతూ.. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయాలన్నారు. కార్యక్రమంలో రైతు సంఘాల నేతలు రామంచంద్రరావు, రంగారెడ్డి, శ్రీరామ్ రెడ్డి, కరుణాకర్‌రెడ్డి, ఈశ్వర్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, ఎల్లారెడ్డి, మహేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పంటల రక్షణకు జాగ్రత్తలు అవసరం

సిద్దిపేటరూరల్, జూలై 23 : జిల్లాలో కురుస్తున్న వర్షాలతో పంటలు దెబ్బతినే అవకాశం ఉందని, వాటి సంరక్షణకు పలు జాగ్రత్తలు తీసుకోవాలని తోర్నాల వ్యవసాయ కళాశాల ప్రధాన శాస్త్రవేత్త శ్రీదేవి తెలిపారు. మంగళవారం జిల్లాలోని రైతుల పంటలను కాపాడుకోవడానికి చేపట్టాల్సిన యాజమాన్య పద్ధతులను వివరించారు. ఈ సందర్భంగా ఆమె రైతులకు పలు సూచనలు చేశారు. తెగుళ్ల నివారణతో పాటు అధిక దిగుబడి కోసం తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు.

రుణమాఫీపై సందేహాలను నివృత్తి చేసుకోవాలి

మద్దూరు (ధూళిమిట్ట), జూలై 23 : రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రకటించిన పంట రుణ మాఫీపై రైతులకు ఏమైనా సందేహాలు ఉంటే వ్యవసాయ శాఖ అధికారులను కలిసి నివృత్తి చేసుకోవాలని మద్దూరు మండల వ్యవసాయ శాఖ అధికారి బూరెల రామకృష్ణ అన్నారు. మంగళవారం ధూళిమిట్ట మండల కేంద్రంలో రుణమాఫీపై ఏవో రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రుణమాఫీ కాని రైతులు సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారికి పట్టాదారు పాసు పుస్తకం, ఆధార్ కార్డు, బ్యాంక్ పాసుబుక్ జిరాక్స్ పత్రాలను అందజేయాలని సూచించారు. ఆయన వెంట ఏఈవో రాధిక తదితరులు పాల్గొన్నారు.

రైతు బీమాకు దరఖాస్తు చేసుకోవాలి

వర్గల్, జూలై 23 : కొత్తగా పట్టాదార్ పాస్ పుస్తకాలు వచ్చిన రైతులు తప్పనిసరిగా రైతు బీమా కోసం ఆగస్టు 5లోగా దరఖాస్తు చేసుకోవాలని వర్గల్ మండల వ్యవసాయ అధికారి శేషశయన ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని గౌరారం క్లస్టర్ పరిధిలో సంతోశ్‌కుమార్, వర్గల్ క్లస్టర్ పరిధిలో భారతి, వేలూర్ క్లస్టర్ పరిధిలో సునీత, తున్కిఖల్సా క్లస్టర్ పరిధిలో ధర్మేందర్, మజీద్‌పల్లి క్లస్టర్ పరిధిలో తేజస్వినిలను ఆయా క్లస్టర్ పరిధిలోని గ్రామాల రైతులు సంప్రదించాలని తెలిపారు. నామినీ, ఇతర చేర్పులు మార్పులకు ఈ నెల 31వరకు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.

మున్సిపల్ ఉద్యోగుల బదిలీ

హుస్నాబాద్‌టౌన్, జూలై 23 : హుస్నాబాద్ మున్సిపాలిటీకి చెందిన పలువురు ఉద్యోగులు బదిలీ అయ్యారు. మున్సిపల్‌కు చెందిన సీనియర్ అసిస్టెంట్ భారతి సిద్దిపేటకు బదిలీ కాగా ఆమె స్థానంలో మెదక్ మున్సిపాలిటీలో పనిచేస్తున్న చంద్రమోహన్‌ను హుస్నాబాద్‌కు బదిలీ చేశారు. జూనియర్ అసిస్టెంట్ సృజన్ గజ్వేల్‌కు, బిల్ కలెక్టర్ నరేశ్ దుబ్బాకకు బదిలీ అయ్యారు. కామారెడ్డినుంచి జేపీవో హారతి, సిద్దిపేట నుంచి ఇద్దరు జూనియర్ అసిస్టెంట్లు ప్రసాద్, మొగిలిని హుస్నాబాద్‌కు బదిలీపై వచ్చారు.

అప్పులు తీర్చలేక వ్యక్తి ఆత్మహత్య

తొగుట, జూలై 23 : అప్పులు తీర్చలేక ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న ఘటన మండల పరిధిలోని లింగాపూర్‌లో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాలు.. లింగాపూర్‌కు చెందిన చేపూరి ఆంజనేయులు గౌడ్ (46) జీవనోపాధి కోసం అప్పులు చేశాడు. వాటిని తీర్చలేక మంగళవారం వ్యవసాయ బావి వద్ద పురుగుల మందు తాగాడు. గమనించిన కుటుంబ సభ్యులు గజ్వేల్ దవాఖానకు తరలిస్తుండగా మృతి చెందాడు. మృతుడి భార్య భాగ్యలక్ష్మి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

విద్యారంగానికి 30శాతం నిధులు కేటాయించాలి

గజ్వేల్, జూలై 23: ప్రభుత్వం రాష్ట్ర బడ్జెట్‌లో విద్యారంగానికి అధిక ప్రాధాన్యతను కల్పించి 30శాతం నిధులు కేటాయించాలని యునైటెడ్ స్టూడెంట్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (యూఎస్ఎఫ్ఐ) రాష్ట్ర అధ్యక్షుడు తాటికొండ రవి అన్నారు. మంగళవారం బాలుర ఎడ్యుకేషన్ హబ్‌లో నిర్వహించి సెమినార్‌లో ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైన ఏడు నెలల్లో విద్యారంగంలో ఎలాంటి మార్పు రాలేదన్నారు. పెండింగ్‌లో ఉన్న ఉపకార వేతనాలు, ఫీజు రీయింబర్స్‌మెంట్ వెంటనే విడుదల చేయనిపక్షంలో అసెంబ్లీని అడ్డుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు శేఖర్, సందీప్, వంశీ, దినేశ్, ప్రవీణ్, విద్యార్థులు పాల్గొన్నారు.

పీఆర్‌టీయూ సభ్యత్వ నమోదు

మిరుదొడ్డి (అక్బర్‌పేట-భూంపల్లి) జూలై 23 : అక్బర్‌పేట-భూంపల్లి మండలంలోని భూంపల్లి జడ్పీ పాఠశాలలో మంగళవారం పీఆర్‌టీయూ నాయకులు సభ్యత్వ నమోదు నిర్వహించారు. కార్యక్రమంలో పీఆర్‌టీయూ నాయకులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

చేనేత రంగానికి నిధులు కేటాయించాలి

దుబ్బాక, జూలై 23 : రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్‌లో చేనేత రంగానికి భారీగా నిధులు కేటాయించాలని ధర్మ సమాజ్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి కర్రోల్ల రవిబాబు కోరారు. మంగళవారం దుబ్బాక చేనేత సహకార సంఘంలో చేనేత కార్మికుల స్థితిగతులను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చేనేతలకు ఉపాధితో పాటు ఆరోగ్య భద్రత, బీమా సౌకర్యాలు కల్పించాలన్నారు. కార్యక్రమంలో నాయకులు సురేశ్, బాలరాజు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజనం పరిశీలన

కొమురవెల్లి, జూలై 23 :మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత, ప్రాథమిక పాఠశాలలను మంగళవారం ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి తాడూరు భరత్ ఆధ్వర్యంలో ఎస్ఎఫ్ఐ నాయకులు సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలో మధ్యాహ్న భోజనం తయారీని పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

చట్టాలపై అవగాహన

నారాయణరావుపేట, జూలై 23 : మండల పరిధిలోని గుర్రాలగొంది జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చిన్నకోడూర్ ఎస్సై బాలకృష్ణ షీ టీమ్ సభ్యులతో కలిసి సైబర్ నేరాలు, షీ టీమ్, ఇతర చట్టాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో షీ టీమ్ సభ్యులు ఏఎస్సై కిషన్ పవార్, లక్ష్మీ నారాయణ, ప్రవీణ్, వీణ తదితరులు పాల్గొన్నారు.

కల్యాణ లక్ష్మి చెక్కులు ఇవ్వాలి

సిద్దిపేట టౌన్, జూలై 23 : తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ నిరుపేద ఆడబిడ్డల వివాహాలకు కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ అందించి ఆ కుటుంబాలకు అండగా నిలిచారని సిద్దిపేట బీసీ సెల్ కోఆర్డినేటర్ ముదికొండ శ్రీనివాస్ అన్నారు. సిద్దిపేటలో మంగళవారం ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి కల్యాణ లక్ష్మి చెక్కులు కేవలం సిద్దిపేట జిల్లాలోనే మూడు వేల వరకు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు.

ఏపీజీవీబీ ఎదుట సీపీఎం శ్రేణుల ధర్నా

కొమురవెల్లి, జూలై 23 : పంట రుణమాఫీ అయిన రైతుల నుంచి బాంకు అధికారులు ఫిక్స్ డిపాజిట్ చేయించడంపై సీపీఎం నాయకులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ మంగళవారం మండల కేంద్రంలోని ఏపీజీవీబీ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఎం మండల కార్యదర్శి శెట్టిపల్లి సత్తిరెడ్డి మాట్లాడుతూ.. రుణమాఫీ డబ్బులు తీసుకోవడానికి రైతులు వస్తే వారితో బ్యాంకు అధికారులు బలవంతంగా ఫిక్స్ డిపాజిట్ చేయిస్తున్నారని ఆరోపించారు. ఎలాంటి షరతులు లేకుండా రుణమాఫీ అయిన రైతులకు తిరిగి రుణం మొత్తం ఇవ్వాలని డిమాండ్ చేశారు.

ధర్నా చేస్తున్న సీపీఎం నాయకులు

అనంతరం బ్యాంకు అధికారులకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు రవీందర్, కృష్ణారెడ్డి, బాలకిషన్, మల్లేశం, సాయిలు, భిక్షపతి, రవి తదితరులు పాల్గొన్నారు.

కదిరే కృష్ణ దిష్టిబొమ్మ దహనం

గజ్వేల్, జూలై 23 : హిందూ దేవతలపై అచునిత వ్యాఖ్యలు చేసిన కదిరే కృష్ణపై చర్యలు తీసుకోవాలని హైందవ సంఘాల ఐక్యవేదిక, హిందూ జాయింట్ యాక్షన్ కమిటీ సభ్యులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మంగళవారం అంబేద్కర్ చౌరస్తాలో ఆయన దిష్టిబొమ్మను దహనం చేశారు. అనంతరం కృష్ణను వెంటనే అరెస్టు చేయాలని పోలీసులకు ఫిర్యాదు చేశారు. కార్యక్రమంలో వేంకటేశ్వర ఆలయ కమిటీ చైర్మన్ బుక్క రమేశ్, పురోహితులు నందబాలశర్మ, శేషం శ్రీనివాస చార్యులు, హైందవ సోదరులు పాల్గొన్నారు.



గజ్వేల్‌లో కదిరే కృష్ణ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న హైందవ సోదరులు

సీఎంఆర్ఎఫ్ చెక్ అందజేత

గజ్వేల్, జూలై 23 : గజ్వేల్ పట్టణానికి చెందిన ఐల మహేందర్‌కు మంగళవారం సీఎం ఆర్ఎఫ్‌ను చెక్‌ను ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి అందజేశారు. గతంలో సీఎంఆర్ఎఫ్ ద్వారా నియోజకవర్గంలోని అనేక మందిని ప్రభుత్వం ఆదుకుందని ప్రస్తుతం పెండింగ్‌లో ఉన్న సీఎంఆర్ఎఫ్ చెక్‌లను త్వరగా మంజూరు చేయాలన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్‌ను అందజేస్తున్న ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి

ఐనాపూర్‌లో..

కొమురవెల్లి, జూలై 23 : మండలంలోని ఐనాపూర్‌కు చెందిన రేగోడి సత్తయ్యకు ప్రభుత్వం నుంచి మంజూరైన రూ.15వేల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును బాధిత కుటుంబ సభ్యులకు మంగళవారం బీఆర్ఎస్ నాయకుడు ఏర్పుల మహేశ్ అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజేశ్వర్‌రెడ్డికి బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

ప్రాథమిక పాఠశాలలో శిక్ష సప్తాహ

మిరుదొడ్డి, జూలై 23 : మిరుదొడ్డి మండలంలోని చెప్యాల ప్రాథమి